దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

బుధవారం , 11 - 2 -2026

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ ఇవ్వాలి

కూనవరం,ఫిబ్రవరి11(త్రివర్ణభూమి న్యూస్)




స్థానిక నూతన ఎంపీడీఓ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాయం.రంగమ్మ అధ్యక్షత వహించారు.పలు శాఖల నుండి నివేదికలు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మడకం నాగమణి మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన వారికి ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. సుమారు 100 మంది ఉన్న పెద్దార్కూర్ గ్రామంలో అర్హులైన వారికి అనర్హులగా ప్రభుత్వ లెక్కల్లో ఉంచారని తక్షణమే వారికి ప్యాకేజీ వర్తించేలా చేయాలని అన్నారు.పెద్దార్కూర్ పంచాయితీ లో 4 బోర్లు మరమ్మత్తుకి గురయ్యాయని వాటిని వెంటనే మండల పరిషత్ నుండి మెటీరియల్ మంజూరు చెయ్యాలని కోరారు.అసైన్మెంట్ పట్టాలు ఇచ్చారు కాని బాధితులకు ఎంత ఇచ్చారో తెలియక స్థానిక ప్రజలు సతమతమౌతున్నారని అన్నారు.దీనికి సంబంధిత అదుకారులు రాకపోవడం వల్ల ఇబ్బంది మారిందని అన్నారు.అనంతరం బొగ్గా రామారావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొదట గుర్తించిన బొజ్జరాయి గూడెంలో ఇంకా 6 గురు వృద్దులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇంకా ఇవ్వలేదని పేర్కొన్నారు. అలా కాకుండా ముంపు గ్రామాల నుండి తరలి వెళ్లే నాటికి ఎవరైతే 18 సంవత్సరాలు నిండుతాయో వారికి ప్యాకేజీ ఇవ్వాలని,ఉపాధి హమి పథకంలో ఫేస్ యాప్ ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలి. అన్నారు.ప్రస్తుతం 30 మంది 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు బొజ్జరాయి గూడెం గ్రామంలో ఉన్నారని అన్నారు.మండలంలో ఇంకా మిగిలిన గ్రామాల్లో ముంపుకి గురి అవుతున్న భూములకు సర్వే చేసి తక్షణమే భభూ ప్యాకేజీ ఇవ్వాలని,గతంలో మినహాయించిన 6 ఎకరాల భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేసారు.సర్పంచ్ అభిరామ్ మాట్లాడుతూ పంద్రాజు పల్లి నుండి శ్రీరామ్ పురం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ సమావేశానికి ఆర్. అండ్ ఆర్ అధికారుల రాకపోవడం అసంతృప్తి నెలకొంది.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఆశీర్వాదం, డిప్యూటీ ఎంపీడీఓ జగన్నాధ రావు, జడ్పీటీసీ గుజ్జా విజయ,ప్రసాద్ ఇతర శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీ లు సెక్రటరీలు పాల్గొన్నారు.